


# విజయభాను


విశాఖపట్నం, గురువారం 31-08-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 281 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## నేడు కౌలు రైతులకు రైతు భరోసా..
# నిధులు జమ



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు కౌలు రైతులకు రైతు భరోసా అందించనున్నారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ బటన్ నొక్కి నగదు జమ చేయనున్నారు. వివరాల ప్రకారం.. సీఎం జగన్ ఏపీలోని కౌలు రైతులకు రైతు భరోసా అందించనున్నారు. అర్హులైన రైతుల ఖాతాల్లో నేరుగా నగదును సీఎం జగన్ జమ చేయనున్నారు. కౌలు రైతులతో పాటుగా దేవాదాయ భూమి సాగుదారులకు కూడా సాయం అందనుంది. క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు.

కౌలు రైతులకు కౌలు కార్డులు..

ఇదిలా ఉండగా.. ఏపీలో కౌలు రైతులకు పెద్దఎత్తున కౌలు కార్డులు జారీ చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సీసీఆర్‌సీ (క్రాప్ కల్టివేషన్ రైట్స్ కార్డ్స్) మేళాలు నిర్వహిస్తోంది. ఆర్బీకే స్థాయిలో మేళాలు నిర్వహించేలా వ్యవసాయ, రెవెన్యూ శాఖలు చర్యలు చేపట్టాయి. కౌలు రైతులకు నూరు శాతం పంట రుణాలు


తరువాయి 2లో..

# ప్రధానికి రాఖీ కట్టిన చిన్నారులు..



న్యూఢిల్లీ : అన్నాచెల్లెళ్ల ఆత్మీయాను బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ దేశవ్యాప్తంగా ఆనందోత్సాహాలతో జరుగుతోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకూడా ఈ పండుగను హర్షాతిరేకాలతో జరుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఢిల్లీ పాఠశాల విద్యార్థినులు రాఖీలు కట్టారు. కొందరు బాలికలు ఆయన బొమ్మతో తయారు చేసిన రాఖీలను ఆయన చేతికి కట్టారు. మోదీ ఢిల్లీలోని ఓ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో కలుపుగోలుగా మాట్లాడారు. విద్యార్థినులు ఆయనకు రాఖీలు కట్టారు. కొందరు మోదీ ఫొటోతో తయారు చేసిన రాఖీలను ఆయనకు కట్టారు. ఆ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బాలబాలికలతో కలిసి ఆయన ఫొటో దిగారు. రాఖీ పండుగ సందర్భంగా జమ్మూ-కశ్మీరు బాలికలు భారత సైనికులకు రాఖీలు కట్టారు. ఓ విద్యార్థిని మాట్లాడుతూ, సైనికులు తమను కాపాడుతున్నారని, అందుకే ఓ తోబుట్టువుగా వారి సేవలను గుర్తించడం మన బాధ్యత అని చెప్పింది. వారికి కట్టిన రాఖీలు వారిని కాపాడతాయనే విశ్వాసం ఉందని తెలిపింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాఖీ పండుగ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆత్మీయత, నమ్మ కాలకు సంబంధించిన ఈ పండుగ సమాజంలో సామరస్యాన్ని, మహిళలపట్ల గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.

## ల్యాండర్ విక్రమ్ చిత్రాన్ని తీసిన ప్రజ్ఞాన్ రోవర్



న్యూఢిల్లీ : చంద్రయాన్ -3 యొక్క ప్రజ్ఞాన్ రోవర్ తన నావిగేషన్ కెమెరా వినియోగించి 'ల్యాండర్ విక్రమ్' చిత్రాన్ని తీసింది. రోవర్ చంద్రునిపై దిగిన అనంతరం తీసిన మొదటి చిత్రం ఇదేనని ఇస్రో ప్రకటించింది. బుధవారం ఈ చిత్రాలను ఇస్రో ట్విటర్‌లో పోస్ట్ చేసింది. అయితే ఇప్పటివరకు అన్ని ఫొటోలను, వీడియోలను విక్రమ్ తీయగా, రోవర్ విక్రమ్ చిత్రాన్ని తీసిందని తెలిపింది. విక్రమ్‌కి అమర్చిన నావిగేషన్ కెమెరాలను బెంగళూరులోని లేబరేటరి ఫర్ ఎలక్ట్రో

తరువాయి 2లో..



రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని





కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఏర్రిపాక గ్రామం లో ఒక వివాహ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్మోహన్ రెడ్డి కి రాఖీ కట్టి రాఖీ పండగ శభాకాంక్షలు తెలియజేసిన శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి.

# సెప్టెంబర్ 18 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు: టీటీడీ ఛైర్మన్



తిరుపతి, (విజయభాను న్యూస్) : తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు 18వ తేది నుంచి ప్రారంభం కానున్నట్లు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈనెల 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. సెప్టెంబరు 18న సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని వెల్లడించారు. ఈ మేరకు ఆలయం వెలుపల బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను టీటీడీ ఛైర్మన్ విడుదల చేశారు. ఈ ఏడాది అధిక మాసం కారణంగా శ్రీవారికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 22న గరుడ సేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం, ధ్వజా అవరోహనం నిర్వహిస్తామన్నారు.

బ్రహ్మోత్సవాల సమయంలో అధిక రద్దీ నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నమని పేర్కొన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఏడు రోజులు ఏటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలిపారు. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలను ఘనంగా, సాంప్రదాయంగా టీటీడీ సిబ్బందితో పాటుగా, అన్ని విభాగాల సమన్వయంతో ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని చెప్పారు. తిరుమలలో సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నమని భూమన కరుణాకర్ పేర్కొన్నారు. భక్తులకు భద్రత విషయంతో ఎటువంటి లోటు లేకుండా

తరువాయి 2లో..






## మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు

అమరావతి: మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెదేపా మహిళా నేతలు వంగలపూడి అనిత, పీతల సుజాత తదితరులు చంద్రబాబుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... మహిళా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. "తెదేపా అధికారంలోకి రాగానే.. తల్లికి వందనం పేరుతో పిల్లలందరి చదువుకు ఆర్థిక చేస్తాం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఏటా రూ.15వేలు ఇస్తాం. మహిళల కోసం మహాశక్తి కార్యక్రమం ప్రకటించాం.

తరువాయి 2లో..

## ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు చేయుటకు
# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇంటింటి సర్వే పూర్తి చేయటం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాస మూర్తి అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ప్రతివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం ఏర్పాటులో భాగంగా ఈ రోజు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.

రాజకీయ పార్టీల ప్రతి నిధుల దృష్టికి వచ్చిన సమస్యలు తెలియజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. 5-1-2023 నుండి 29-8-2023 నాటికి చేర్పులు 50128, తొలగింపులు 50185, మార్పులు 20952 జరిగాయని తెలియజేసారు.

ఇప్పటికి హౌస్ టు హౌస్ తనిఖీ పూర్తయిందని ఇందులో కొత్తగా గుర్తింపబడిన నమోదు కాబడిన ఓటర్లు (ఫారం -6) 48195, తీసివేయుటకు గుర్తింపబడిన ఓటర్లు (ఫారం -7) 47086, మార్పుల కొరకు గుర్తింపబడిన ఓటర్లు (ఫారం -8) 83037. ప్రతి వారం ఓటర్ జాబితాలో చేర్పులు,తొలగింపులు,

తరువాయి 2లో..

# రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ (విజయభాను న్యూస్) : జోన్ - 3 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు పీ ఎం పాలెం సబ్ స్టేషన్ నందు గల 11కెవి పీ.ఎం.పాలెం ఫీడర్ పై మరమ్మత్తులు మరియు చెట్లు తొలగింపు నిమిత్తం శుక్రవారం హౌసింగ్ బోర్డ్ కాలనీ, వాకర్స్ పార్క్ ఎదురుగా ఉన్న ప్రాంతం, అశోక్ నగర్, యాక్సిస్ బ్యాంకు వెనుక ఉన్న ప్రాంతం మరియు పంచాయతీ ఆఫీస్ ఏరియా (సచివాలయం-46) తదితర ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకి అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించగలరని పీఎం పాలెం సబ్ స్టేషన్ ఏ.ఈ.ఈ మండల అప్పల నాయుడు ఒక ప్రకటనలో కోరారు.

# డిగ్రీ కాలేజీలో ఫైర్ పై అవగాహన



సాలూరు విజయభాను న్యూస్ : సాలూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో ఫైర్ పై, ఫైర్ స్టేషన్ వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఫైర్ జరిగేటప్పుడు, గ్యాస్ ఫైర్ గాని,ఎలక్ట్రికల్ ఫైర్ గాని,వివిధ రకాల ఫైర్ పై సాలూరు ఫైర్ స్టేషన్ ఎస్ఐ యు సుధాకర రావు ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో స్టూడెంట్స్ లెక్చరర్స్ ప్రిన్సిపల్ అండ్ స్టాప్ వారికి ఫైర్ జరిగితే ఏ విధంగా మనం రక్షించు కోవాలో తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణ, లెక్చరర్స్, ఆఫీస్ సిబ్బంది, స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది ఎల్ ఎఫ్ ఏ సింహాచలం, ఎల్ ఎఫ్ ఈ సీతమ్మ నాయుడు, డి ఓ పి ఎం నాగరాజు, టి సురేష్ కుమార్ మరియు ఫైర్ మాన్, హోంగార్డ్స్ పాల్గొన్నారు.

## పరవాడ డిఎస్పీ ఆఫీసును తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



పరవాడ:- పరవాడ డిఎస్పీ కార్యాలయాన్ని బుధవారం జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ అకస్మాకంగా తనిఖీ చేశారు... ఈ మేరకు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ కు డి.ఎస్.పి కెవి సత్యనారాయణ కెవి సత్యనారాయణ మరియు పరవాడ సిఐ పెద్దరెడ్ల ఈశ్వర్ రావు పుష్ప గుచ్ఛము అందజేసి ఘన స్వాగతం పలికారు... అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరత గతంగా పరిష్కరించాలని ఆదేశించారు... ఫిర్యాదుదారుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు.. స్పందనలో వచ్చే ఫిర్యాదులకు ప్రాముఖ్యత కల్పించాలన్నారు... లా అండ్ ఆర్డర్ కు విగోతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# యూపీహెచ్సీలు పరిశీలన



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణంలో డోలపేట, ఆదర్శనగర్ గ్రామాలు వద్ద నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను మున్సిపల్ డీఈఈ చంద్రమౌళి బుధవారం పరిశీలించారు. భవన నిర్మాణాలు పరిశీలించి వేగంగా పూర్తీచేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.వీటిని త్వరలో ప్రారంభించనున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు పి.వెంకట్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ తన భార్య కనిపించడం లేదని ఆమె భర్త భీమిలి పోలీసులుకు ఫిర్యాదు చేసారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం ప్రకాశం జిల్లా ,వీరగండల గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఎం. రాజశేఖర్ రెడ్డి కి మోనిక( 24) కు గత నాలుగు నెలలు క్రితం వివాహం జరిగింది. అయితే రాజశేఖర్ రెడ్డి బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ చేస్తుండగా, మోనిక విశాఖ లో ఎంబీఏ చదువుతున్నది. అయితే పరీక్షలు నిమిత్తం తగరపువలస ఆదర్శనగర్ లో మోనిక అక్క ఇంట్లో ఉన్నది.

అయితే మంగళవారం ఉదయం మోనిక క్యాంపస్ సెలక్షన్స్ ఉన్నాయనీ చెప్పి ఇంటి నుండి వెళ్లి సాయంత్రం కూడా రాలేదు. కాగా అదేరోజు రాత్రి 7 గంటలకు మోనిక తన భర్త రాజశేఖర్ రెడ్డి కి ఫోన్ చేసి నేను ఒంటరిగా బ్రతుకుతాననీ నా గురించి వెతకవద్దనీ చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసింది. దాంతో కంగారు పడిన రాజశేఖర్ రెడ్డి భీమిలి పోలీసులుకు ఫిర్యాదు చేశారు. ఎస్.ఐ హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

# భీమిలి లో ధస్తావేజు లేఖర్ల పెన్ డౌన్



భీమునిపట్నం : విజయ భాను న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన ప్రైమ్ 2 విధానం వల్ల తలెత్తే ఇబ్బందులు ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 30, 31 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం వారి సూచన మేరకు భీమిలి లో దస్తావేజు లేఖరులు పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేని, ప్రజలకు నష్టం కలిగించే, ప్రజలు ఏమాత్రం కోరుకోని లోప భూయిష్టంగా ఉన్న లీగల్ కాంప్లికేషన్స్ తలెత్తే అవకాశం ఉన్న ఒరిజినల్ డిజిటల్ దస్తావేజులు డౌన్లోడ్ చేసుకొని అదే ఒరిజినల్ దస్తావేజులుగా చలామణి అయ్యేటట్లు నూతనంగా అమలు చేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. దీనికి నిరసనగా ఈనెల 30 మరియు 31 తేదీల్లో పెన్ డౌన్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రమంతా దస్తావేజు లేఖర్లు ఈ పెన్ డౌన్ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిదం వెంకట శేషగిరి రావు, బేతా లక్ష్మీ, జి.కామేశ్వరరావు, భాను,సాయి ,శ్రీను ,సుబ్రహ్మణ్యం, వాసు, ప్రతాప్, సాయి నాగేంద్ర,ధనరాజ్,సంతోష్ పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి కి రాఖీలను కట్టిన ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ పిల్లలు



భీమునిపట్నం విజయ భాను న్యూస్ : రక్షా బంధన్ సందర్భంగా ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ కుటుంబ బలోపేత లబ్ధిదారుల పిల్లలు విశాఖపట్నం జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి కి రాఖీలను కట్టి, శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా డిఆర్ఓ పిల్లలకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని, జిల్లా స్థాయి అధికారులుగా ఉద్యోగాలు పొందాలని అలానే మంచి దేశ పౌరులుగా గుర్తింపు పొందాలని తెలియజేశారు, అలాగే ఎస్ఓఎస్ చేస్తున్న సేవలను పిల్లలపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ భలోపిత కార్యక్రమం ప్రోగ్రామ్ మేనేజర్ కర్రోతు దుర్గరాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి.సత్యనారాయణ యాని మీటర్లు సరళ. అప్పలకొండ పాల్గొన్నారు.

# సాగర్ అసోసియేషన్ 19 వ వార్షికోత్సవం



భీమునిపట్నం: విజయ భాను : న్యూస్ వాకర్స్ ఇంటర్నేషనల్,సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ ఆధ్వర్యంలో సాగర్ అసోసియేషన్ 19 వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ వారు ' సా' సభ్యులు 60 మందికి ఐ. డి. కార్డులు అందజేశారు. ఈ ఐ.డి కార్డులు ప్రపంచం మొత్తం మీద హాస్పిటల్, హోటల్స్ & రెస్టారెంట్స్ , డిపార్ట్మెంట్ స్టోర్స్,హాస్పిటల్ లలో డిస్కౌంట్ ఇస్తారని వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవీందర్ చేప్పారు.అనంతరం 10 మంది నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆటలలో లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కోట మల్లికార్జున రావు, సెక్రటరీ అవనాపు అప్పలనాయుడు, ట్రెజరర్ బోండా బాలాజీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కౌలు రైతులకు రైతు భరోసా.. నిధులు జమ

ఇవ్వాలన్న సంకల్పంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు(పీఏసీఎస్‌ల)ను ప్రభుత్వం ఇప్పటికే ఆర్బీకేలతో అనుసంధానించింది. ప్రతి కౌలు రైతుకు రుణంతోపాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న భావనతో కౌలుదారులందరికీ పంట సాగు హక్కు పత్రాలు (కౌలు కార్డులు) జారీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించింది.

# ల్యాండర్ విక్రమ్ చిత్రాన్ని తీసిన ప్రజ్ఞాన్ రోవర్

-ఆప్టిక్స్ సిస్టమ్స్ (ఎల్ఇఒఎస్) అభివృద్ధి చేసినట్లు ఇస్రో తెలిపింది.

రోవర్‌లోని 'లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్ (లిబ్స్)' పరికరం.. చంద్రుడి దక్షిణ ధఅవం వద్ద ఉపరితలంపై సల్ఫర్ ఉనికిని స్పష్టంగా గుర్తించినట్లు ఇస్రో తాజాగా వెల్లడించిన సంగతి తెలిసిందే. వీటితో పాటు అల్యూమినియం, కాల్షియం, ఫెర్రమ్ (ఇనుము), క్రోమియం, టైటానియం, సిలికాన్, మాంగనీస్, ఆక్సిజన్ మూలకాలను కూడా ప్రజ్ఞాన్ రోవర్ గుర్తించడం విశేషం. హైడ్రోజన్ కోసం శోధన కొనసాగుతుందని ఇస్రో తెలిపింది.

### ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు చేయుటకు

# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

మార్పుల సమాచారాన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేయడంతో పాటు బియల్ఓ యాప్ నందు నమోదు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు గుర్తించిన అర్హులైన వారికి ఓటరు జాబితాలో చేర్చుటకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల తలెత్తిన సందేహాలను డీఆర్వో నివృత్తి చేసారు.

ఈ సమావేశంలో కృష్ణకాంత్ (వైఎస్సార్ సీపీ ) , కె.గోపాల్ రెడ్డి(టిడిపి), లక్ష్మీ నారాయణ(బిజెపి), కె.యమ్ రాజు(ఆమ్ ఆద్మీ), బోణు కృష్ణ(బిఎస్పి), ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ సిహెచ్.వి రమేష్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 18 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు: టీటీడీ ఛైర్మన్

పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ సిబ్బంది విశ్వ ప్రయత్నం చేస్తోందని తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భక్తులు తరలిరావాలని కోరారు.

# మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు

పేద కుటుంబాలకు ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం.. అవసరమైతే మరో సిలిండర్ కూడా ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. పీ-4 పేరుతో ప్రత్యేక కార్యక్రమం తీసుకొస్తాం. ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో అన్నీ చేయొచ్చు. ప్రస్తుత విధానాల వల్ల ధనికుడు మరింత ధనికుడు అవుతున్నాడు. పేదవారికి అండగా ఉండేందుకు అనేక కార్యక్రమాలు చేపడతాం. మనకు ఏమేం కావాలో ఇచ్చేందుకు చాట్ జీపీటీ వచ్చింది" అని చంద్రబాబు అన్నారు.

# ఎన్టిపిసి లో ఉచిత శిక్షణ కార్యక్రమం




పరవాడ:-సింహాద్రి ప్రఖ్యాత పరిశ్రమలో 100% ఉద్యోగ నియమకంతో ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ విజయాన్ని సూచిస్తుంది.. ఎన్టిపిసి సింహాద్రి సి ఎస్ ఆర్ కార్యక్రమాలు కింద ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల నుండి నిరుద్యోగ యువతకు సాధికారత కల్పించేదిగా ఒక ముఖ్యమైన అడగులో భాగంగా సిఐ పి ఈ టి విజయవాడ క్యాంప్ ఆఫీసులో స్వయం పతిపత్తి ద్వారా నిర్వహించబడిన మిషన్ ఆపరేటర్ ఇంజక్షన్ మౌల్డింగ్ లో ఆరు నెలలు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు మొదటి బ్యాచ్ 30 సంవత్సరాలు అభ్యర్థులు నాచునుండి ఆగస్టు 2003 వరకు నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ పొందారు. ఎన్టిపిసి లో సిఐపిటి సహకారంతో ఆరు నెలలపాటు శిక్షణ కార్యక్రమం.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంజయ్ కుమార్ సినహ ప్రాజెక్ట్ హెడ్ అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు... పీఏపీ గ్రామాలు నుండి ఎక్కువ అభ్యర్థులు ఇటువంటి కార్యక్రమాలు ఉండి ప్రయోజనం పొందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు




## కోరమండల్ సి ఎస్ ఆర్ నిధులతో బయాలజీ ఫిజిక్స్ ల్యాబ్ ఏర్పాటు




ములగాడ( విజయభాను న్యూస్) : కోరమండల్ ఇంటర్నేషనల్ వారి సహాయ సహకారాలతో సి ఎస్ ఆర్ నిధులతో మల్కాపురం హైస్కూల్ నందు విద్యార్థుల కోసం బయాలజీ ఫిజిక్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సి హెచ్ ఆర్ ఓ అరుణ్ లిస్లే జార్జ్, 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా ముఖ్య అతిథులుగా పాల్గొని ల్యాబ్ ఓపెన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కోరమండల్ యాజమాన్యం హెచ్ఆర్ డిపార్ట్మెంట్ అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్

## - బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ నిర్వహణ

## - నగర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన మేయర్




జగదాంబ సెంటర్ (విజయభాను న్యూస్): రక్షాబంధన్ వేడుకలు సోదర భావానికి ప్రతీకగా నిలుస్తాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. బుధవారం ఇక్కడి డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్ లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ తమ సోదరులు రక్షణ కోసం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియ జేయడం అనవాయితీగా వస్తుందన్నారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా రక్షా బంధన్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విశాఖ నగర ప్రజలకు మేయర్ రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకురాలు బి.కె. రామేశ్వరి మాట్లాడుతూ రక్షా బంధన్ రోజునే జంజాల పూర్ణమిగా కూడా పిలుస్తారని, చరిత్రలో ఈ పర్వదినానికి ఎంతో ప్రాచుర్యం ఉందన్నారు. అందరూ బాగుండాలని ప్రతీ సోదరి తమ సోదరులకు రాఖీలు కట్టి వారికి మిఠాయిలు తినిపిస్తారన్నారు. గౌరవ అతిధిగా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ పురాణాల్లో సైతం రాఖీ పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉందన్నారు. పూర్వం రాజులు యుద్ధానికి వెళ్లేటప్పుడు తమ భర్తలు క్షేమంగా తిరిగి రావాలని అప్పట్లో వారి సతీమణిలు రాఖీలు కట్టి పంపేవారని చరిత్ర చెబుతుందన్నారు. అలాగే ప్రతి ఇంటా సోదరసోదరీ మణిలు ఎంతో అనుబంధంగా ఈ పండగను జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ ప్రతినిధి బి.కె. రామేశ్వరి మేయర్‌తో పాటు పలువురు అతిథులుకు, జర్నలిస్టులకు రక్షా బంధన్ కట్టి మిఠాయిలు తినిపించారు.

జీవీఎంసీ అదనపు కమిషనర్ యాదగిరి శ్రీనివాస్, ఏపీ పవర్ డిప్లొమో ఇంజనీర్స్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఆర్. నాగరాజు పట్నాయక్‌తో పాటు పలువురు బ్రహ్మకుమారీస్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.



# వేప చెట్టుకు రక్షాబంధన్ కట్టిన నగర మేయర్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న ఎకో-వైజాగ్ లో మొదటి అంశం "ఎకో క్లీన్" అయితే రెండవ అంశం "పచ్చదనం" అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రాఖీ పండుగను పురస్కరించుకొని జివిఎంసి ప్రధాన కార్యాలయం గార్డెన్లోని వేప చెట్టుకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు పర్యావరణం పచ్చదనంపై అవగాహన మరింత పెంపొందించేందుకు దేశీయ విత్తనాలతో ఒక రాఖీ తయారు చేసి మనిషికి, చెట్లకి ఉన్న బంధాన్ని తెలియచెప్పేందుకు చెట్టుకి రాఖీ కట్టామని తెలిపారు. రోజురోజుకు విస్తరిస్తున్న మన నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు విస్తృతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే ఈ వృక్షాబంధన్ కార్యక్రమాన్ని జివిఎంసి నిర్వహిస్తోందన్నారు. దేవతా మూర్తిగా పేర్కొనే వేప చెట్టుకి బంధం వేసి మన దేవతా వృక్షాలను మనమే కాపాడుకోవాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి అని మన నగర పౌరులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతిని ఆరాధించే దేశం మనది. మానవాళి మనుగడకు చెట్లు ఎంతో మేలు చేస్తున్నాయి అలాంటి చెట్లకు రక్షాబంధనం కట్టి ప్రతి ఒక్కరు, ప్రధానంగా విద్యార్థులు చెట్లు నాటడం, చెట్ల పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరుతున్నామని మనదేశంలో దేవతా వృక్షాలు ఎన్నో ఉన్నాయన్నారు. వాటిలో తులసి, రావి (అశ్వత్థం), వేప, మారేడు, మర్రి, అశోక, ఆమ్ల (ఉసిరి), అరటి, చందనం, వెదురు, మేడి, ఉసిరి, జమ్మి, మామిడి.. మరి కొన్ని ఉన్నాయి. వీటన్నిటికీ అద్భుతమైన ఔషధ శక్తులు ఉండడం విశేషం. ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు అవగాహన కలిగించేందుకు మనం ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. మనం వినాయక చవితి పండుగ నిర్వహించే సమయంలో 21 రకాల పత్రులు వినియోగిస్తాము. అవి మాచిపత్రి, ములక, మారేడు, గరిక, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణి, తులసి, మామిడి, గన్నేరు, విష్ణుక్రాంత, దానిమ్మ, దేవదారు, ధవనం, వావిలి, జాజిమల్లి, కామంచి ఆకులు, జమ్మి, రావి, తెల్ల మద్ది, జిల్లేడు. ఈ పత్రులన్నీ ఆయుర్వేదంలో వినియోగిస్తారు. వీటిలో చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. ఈ విషయాలను అందరికీ తెలియజెప్పి మన వృక్ష సంపదను కాపాడుకోవడం. మన నగరంలో సైతం ఔషధ వనాలు పెంచడానికి కృషి చేయడం ఎంతైనా అవసరంగా ఉందని భావిస్తున్నాము. ఈ విషయాలు తెలియచెప్పేందుకే రక్షాబంధన్ కార్యక్రమాన్ని మనం నిర్వహిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, డిడిహెచ్ దామోదరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిసి(ఆర్) పణిరామ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మజ, ఇతర జివిఎంసి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలు

విజయనగరం : వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా జిల్లాలో పంటల విధానాన్ని అమలు చేయాలని, పరిస్థితి చేయిదాటక ముందే ప్రత్యామ్నాయ చర్యలను తీసుకోవాలని జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బుధవారం జరిగింది. 2023-24 ఖరీఫ్ సీజన్‌కు పంటల విధానం, ఎరువులు, విత్తనాల సరఫరా, వర్షాభావ పరిస్థితులు, హమాలీ ఛార్జీల చెల్లింపు తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. సమావేశంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు నివేదిక చదివి వినిపించారు. ఇప్పటి వరకు అన్ని రకాల పంటలకు సంబంధించి 60 శాతం నాట్లు పూర్తయ్యాయని, జూన్, జూలైతో పోల్చితే 9.4 శాతం వర్షపాతం అధికంగా నమోదైందని వెల్లడించారు.

# 67వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక( విజయభాను న్యూస్) : గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 67వ వార్డులో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అభివృద్ధి పనులకుశంకు స్థాపనచేశారు. కృష్ణా నగర్, జోగవానిపాలెం , పెంటయ్య నగర్ ప్రాంతాలలో సుమారు రూ. 30 లక్షల నిధులతో కాలువలు, రహదారుల నిర్మాణంనకు శంకుస్థాపన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ రావు , వైస్సార్సీపీ సీనియర్ నాయకులు పల్లా పెంటారావు, ఆచ్చినాయుడు , జోసెఫ్, అన్నపూర్ణ , లక్ష్మి , గౌరీ సేవా సంఘం నాయకులు, వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాది సలీం నిజమైన వకీల్ సాబ్

## - కోడి కత్తి కేసు డిఫెన్స్ న్యాయవాది సలీంను కలిసిన విదసం నేతలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కోడి కత్తి కేసులో నిందితుడు జన పల్లి శ్రీనివాసరావు తరఫున ఎన్ ఐ ఎ కోర్టులో వాదిస్తున్న న్యాయవాది సలీంను వారి కార్యాలయంలో వి ద సం ఐక్యవేదిక నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సంచలనం సృష్టించిన కేసులో సంచలన నిజాలు వెల్లడించి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తున్నందుకు లాయర్ సలీం కు దళిత సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు, నిరు పేదలకు సలీం నిజమైన వకీలు సాబ్ అని అభివర్ణించారు. విదసం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు మాట్లాడుతూ భారీ మొత్తంలో ఫీజు తీసుకోదగిన ఎన్ ఐ ఎ కేసును ఉచితంగా వాదించడానికి సలీం ముందుకు రావడం నిందితుడు కుటుంబానికి ఎంతో ఊరట కలిగించిందని, లాయర్ సలీం తో పాటు విదసం ఐక్యవేదిక కూడా జనపల్లి శ్రీనివాసరావు కు న్యాయం జరిగేలా అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో

ఎస్ ఆర్ వేమన, సోడా దాసి సుధాకర్, కోల హరీ బాబు, డి నిర్మల, కుంచే మధు, కస్తూరి వెంకట రావు, జి సి హెచ్ అప్పల రాజ, తొత్తరమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో అత్యంత క్రీడా ప్రతిభను కనబరచిన సన్ స్కూల్ విద్యార్థులు




భీమునిపట్నం : విజయ భాను న్యూస్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో అత్యంత క్రీడా ప్రతిభను కనబరచిన వాటిలో సన్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచింది. నిన్న గోపాలపట్నం డి ఎస్ ఏ మినీ స్టేడియం వేదికగా విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, చేతుల మీదుగా, విద్యార్థులు జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రంను అందుకున్నారు సన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో సన్ స్కూల్ కరస్పాండెంట్. కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లా స్థాయి క్రీడా ప్రతిభా పురస్కారం లో మన సన్ స్కూల్ ప్రథమ స్థానంలో ఉండడం చాలా గర్వ కారణమని, విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడారంగంలో కూడా తమ ప్రతిభను చాటుతున్నారని, ఇది చాలా ఆనందదాయకమని, విద్యార్థులందరినీ ప్రశంసిస్తూ, విద్యార్థులు ఇంతటి ఘనత సాధించడానికి కృషి చేస్తున్న వ్యాయమ ఉపాధ్యాయులైన పి.అరుణ్ కుమార్, యన్.లక్ష్మీ మరియు బి.గౌరీ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమమే లక్ష్యం

## - 13వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వంలో విశాఖ ఎంపి ఎంవివి



ఆరిలోవ (విజయభాను న్యూస్): రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు నేరుగా అందించడమే లక్ష్యంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని విశాఖ ఎంపీ,తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ తూర్పు నియోజకవర్గం 13 వ వార్డుకార్పొరేటర్ కెల్లా సునీత, సత్యనారాయణ ఆధ్వర్యములో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి గాను విచ్చేసిన విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, ఎం వి వి సత్యనారాయణ 13 వవార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత, సత్యనారాయణ తో ఆరిలోవ జై బీమ్ నగర్, ప్రగతి నగర్, ప్రాంతాలలో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ఏపీ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. కార్యక్రమంలో మహిళల నుంచి విశేష స్పందన రావడం అభినందనీయమని ఎంవివి సత్యనారాయణ తెలిపారు.

# దేవాలయ వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రతి హిందువు ముందుకు రావాలి

## - టిటిడిలో ఉన్న అన్యమతస్తులను బహిష్కరించాలి

## - మన దేవాలయం మన హక్కు సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బీజేపీ పార్టీ అధక్షురాలు పురందేశ్వరి "మన దేవాలయం మన హక్కు" అనే నినాదంతో సంతకాల సేకరణ కార్యక్రమము తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో ఉన్న అన్యమతస్థులు, దోపిడీదారులను తొలగించాలని కోరుతూ బీజేపీ సంతకాల సేకరణ చేపట్టింది. స్థానిక హనుమంతవాక భక్తతుకారమ్ ఆలయంలో బీజేపీ ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేనివిధంగా ఆంధ్ర రాష్ట్రములోని హిందూ ఆలయాల్లో పవిత్రతకు భంగం కలుగుతోందన్నారు. టీటీడీ లేదా దేవాలయాలు లో బోర్డు సభ్యులుగా నామినేట్ అవ్వాలంటే ఎన్‌వోసీ వచ్చాకే తీసుకునేవారని.. ఇప్పుడు ఈ వైసీపీ ప్రభుత్వం లో ఆలా లేదని ఆ పార్టీ వారికీ డబ్బులిచ్చే వారికి, పార్టీకి కావాల్సిన వారికి బోర్డు సభ్యుల పదవి కట్టబడుతున్నారని ఆరోపించారు. తాజాగా నియమించిన టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి నాస్తిక వాదంతో వున్న వ్యక్తి,అలంటి వారిని టీటీడీ ఛైర్మన్ గా గతంలోనే ఆయనను తీవ్రంగా వ్యతిరేకించామన్నారు. అంత టితో ఆగకుండా కొత్త బోర్డు సభ్యులలో కేతన్ దేశాయ్, శరత్ చంద్రారెడ్డి లాంటి వారికి టీటీడీ బోర్డులో ఎలా పదవులు ఇచ్చారని ప్రశ్నించారు. అనేక మందిని డైరెక్ట్‌గా నామినేట్ చేయడంలోనే కుట్ర కోణం దాగి వుందన్నారు. దేవాలయాల్లో షాడో క్రిస్టియన్లు వున్నారని, వారికి వైసీపీ మద్దతు వుందని, ప్రస్తుతం మన దేవాలయ వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రతి హిందువు ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పిలుపిచ్చారు. ఈ కార్యక్రమము లో జిల్లా ప్రధాన కార్యదర్శి ధనేశ, ఉమ్మిడి సుజాత, దీపికా , రాజు తదితర బీజేపీ నాయకులూ పాల్గున్నారు

# విజయభాను సంపాదకీయం

## విద్వేష సేద్యం తగదు !

''పాపం పుణ్యం ప్రపంచమార్గం/ కష్టం సౌఖ్యం శ్లేషార్థాలూ/ ఏమీ ఎరుగని పూవుల్లారా, అయిదారేడుల పాపల్లారా!'' అని మహాకవి శ్రీశ్రీ ప్రస్తావించిన అమాయక చూపుల పసివాళ్లే వాళ్లంతా! ఉపాధ్యాయులు ఏది చెబితే అది మనసుకు ఎక్కించుకునే స్వచ్ఛమైన తెల్ల కాగితాల్లాంటి మనసులు వాళ్లవి. అలాంటి చిన్నారులకు మంచి విద్యాబుద్ధులు నేర్పి, రేపటికి ఉత్తమ పౌరులను తీర్చిదిద్దటం పాఠశాలల ప్రాథమిక విధి. కానీ, బిజెపి ఏలుబడిలో ఉన్న ఉత్తర ప్రదేశ్‌లో తరచూ విద్యావనాలు విషవలయాలుగా వార్తలకెక్కుతున్నాయి. పిల్లల మధ్య సమానత్వం, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా పాటలూ, పాఠాలూ వల్లె వేయించాల్సిన ఉపాధ్యాయుల్లో కొందరు వక్రరీతిన వివక్షా బీజాలు నాటుతున్నారు. చెట్టపట్టాలు పట్టుకొని సమైక్య గీతాలు పాడుకోవాల్సిన పిల్లల మధ్య కుల, మత ఉన్మాదాలను జొప్పిస్తున్నారు. యు.పి లోని ముజఫర్‌నగర్ లోని ఖుబ్బాపూర్‌లో నేహా పబ్లిక్ పాఠశాలలో తాజాగా ఇలాంటి లజ్జాకరమైన సంఘటన చోటు చేసుకోవడం దేశాన్ని నివ్వెరపరిచింది. ఎక్కాలు సరిగ్గా అప్పగించలేదని రెండో తరగతిలో ఓ ముస్లిం బాలుడిని తోటి హిందూ బాలురతో రెచ్చగొట్టి మరీ కొట్టించిన ఉపాధ్యాయిని త్రిప్తా త్యాగి దుష్కృత్యం క్షమించరానిది. పదే పదే కొట్టించటం ఒక్కటే కాదుబీ ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. ముస్లిం పిల్లలు బాగా చదవరని, వారి తల్లులు అసలు పట్టించుకోరని ఇష్టారీతిన ఆమె వ్యాఖ్యానించటం- పిల్లల హృదయాల్లో మత వివక్షను నాటడమే అవుతుంది.

ఇది ఈ ఒక్క పాఠశాలకే, ఈ ఒక్క ఉపాధ్యాయినికే పరిమితమైన సంఘటనగా చూడలేము. యు.పి విద్యాసంస్థల్లో అనేక సందర్భాల్లో, అనేక రూపాల్లో ఇలాంటి వివక్షాపూరిత ఆచరణలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. ఎన్.ఆర్.సి ఆందోళనల సమయంలో ఓ స్కూల్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో- నాటిక ప్రదర్శించిన చిన్నారి మీద, ఆమె తల్లి మీద కూడా రాష్ట్ర ప్రభుత్వం కేసు బనాయించింది. ఆ తల్లిని జైల్లోకి నెట్టింది. చాలా పాఠశాలల్లో ఛత్రపతి శివాజీ ఏకపాత్ర, నాటికల పేరిట ముస్లిం వ్యతిరేక భావాలు బలంగా ప్రచారం పొందుతున్నాయి. పాఠ్యపుస్తకాల్లో ముస్లిం పాలకుల, స్వాతంత్ర్య సమర యోధుల పాఠాలు తొలగించబడ్డాయి. వివిధ ఆందోళనల సందర్భంలో గట్టిగా గొంతు వినిపించిన ముస్లిం విద్యార్థుల, నాయకుల ఇళ్లు బుల్డోజర్లతో కూల్చివేయబడుతున్నాయి. యోగి ప్రభుత్వం నెలకొల్పిన ఇలాంటి వాతావరణమే పసివాళ్లు సంచరించే, పౌరులుగా వికసించే విద్యావనాల్లోనూ ప్రవేశించి, విద్వేషం చిమ్ముతోంది.

పాఠశాలలో వివక్షను, విద్వేషాన్ని వెదజల్లిన ఉదంతంపై అంతగా స్పందించని యోగి ప్రభుత్వం - ఆ సంఘటనను సోషల్ మీడియాలో ప్రచారం చేశాడన్న నెపంతో ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు మహమ్మద్ జుబేర్‌పై మరోసారి కేసు నమోదు చేసింది. బాలుడి గుర్తింపును వెల్లడి చేశారని ఆ బాలుడి కుటుంబంతో ఎలాంటి సంబంధమూ లేని విష్ణుదత్ అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు బాలల సంరక్షణ చట్టం కింద కేసు బనాయించింది. వాస్తవానికి ఆల్ట్ న్యూస్‌లోకి రాకముందే ఆ వీడియో విస్తారంగా వైరల్ అయింది. కానీ, తన వెబ్‌సైట్ ద్వారా వాస్తవాలను ప్రపంచానికి చాటుతున్న జర్నలిస్టుపై కక్ష సాధింపు కోసం ఈ సందర్భాన్ని కూడా యోగి ప్రభుత్వం వాడుకోజూస్తోంది. జుబేర్‌పై కొన్నేళ్లుగా అనేక ఎఫ్ఐఆర్లు నమోదు చేసి, ఒక్కొక్క కేసులో వరసగా అరెస్టు చేస్తూ, భయపెట్టడమే ధ్యేయంగా యు.పి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈ దురుద్దేశ ప్రయత్నాన్ని గతంలో సుప్రీం కోర్టు ఎత్తిచూపినా బిజెపి పాలకులు తమ ద్వేషబుద్ధిని వదులుకోవడం లేదు. ఇటీవల మణిపూర్ అవమానవీయ సంఘటనల నేపథ్యంలోనూ అక్కడి బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరించింది. నిందితులను పట్టుకొని శిక్షించటం కన్నా ఆ సంఘటనల గురించి దేశానికి తెలిసేలా వీడియో తీసిన వారి మీదనే తొట్టతొలిగా విరుచుకుపడింది. హత్య చేయడం కన్నా ఆ హత్యను చూసి, 'అయ్యో పాపం' అనటమే మహాపరాధం అన్నట్టుగా కమలనాథుల ధర్మం అఘోరిస్తోంది.

ఏ వేదిక మీదైనా, ఏ రూపంలోనైనా బాలల్లో కుల మతోన్మాదాలను, వివక్షా విషబీజాలను నాటే వ్యక్తులను, సంస్థలను ప్రజలు మూకుమ్మడిగా వ్యతిరేకించాలి. మానవ సమాజం ఉన్నతంగా, ఉత్తమంగా పరిఢవిల్లాలంటే- స్వేచ్ఛ, సమానత్వం, సామరస్యం, సుహృద్భావం వెల్లివిరియాలి. నేహా పబ్లిక్ స్కూల్లో జరిగిన సంఘటన ఈ దేశ సహృదయులను ఎంతగా కలచివేసిందో- ఆ తరువాతి రోజు రైతు సంఘం నాయకులు, కొందరు గ్రామస్తులూ కలిసి, ఆ బాలురను కలగలిపి ఒకరినొకరు ఆలింగనం చేసుకునేలా సామరస్యం సమకూర్చిన దృశ్యం అంతగా ఆనందపరిచింది. ఇది కదా, మన దేశ సమైక్య సామరస్య సౌభ్రాతృత్వ సంస్కృతి అనిపించింది !

# 150 రోజుల్లోగా ప్రహరీ గోడ నిర్మించాలి


## - బాజపా నాయకులు కరణంరెడ్డి



గాజువాక( విజయభాను న్యూస్) : ఈ ఎస్ ఐ ఆస్పత్రి ప్రహరీ గోడను తక్షణమే నిర్మించాలని గాజువాక నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు డిమాండ్ చేశారు. ఆటోనగర్ డి-బ్లాకులో ఇఎస్ఐ ఆసుపత్రి కోసం 1991 లో సుమారు 50 సెంట్ల స్థలాన్ని కేటాయిస్తే ఇప్పటివరకు ఎటువంటి పని మొదలు పెట్టకపోవడం కనీసం ప్రహరీ గోడ కూడా నిర్మాణం చేయకపోవడం అన్యాయమన్నారు. ఐతే ఇప్పుడు ఆ స్థలంలో కొందరు అనధికారంగా లారీ యార్డు నడుపుతున్న విషయం తెలుసుకున్న బీజేపి నాయకులు బుధవారం నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ ఈ ప్రాంత కార్మికుల కోసం ఆసుపత్రి ప్రహరీ నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం ఇరవై ఎనిమిది లక్షల రూపాయల నిధులు విడుదల చేసిందన్నారు. నూట యాభై రోజుల్లోగా ఈ ప్రహరీ నిర్మించాలని వుంది కాబట్టి తక్షణమే పనులు ప్రారంబించాలన్నారు. అనంతం ఐలా ఆఫీసుకి వెల్లి సంబందిత జోనల్ మేనేజర్ తో ఫోన్ లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.శేషుప్రసాద్, గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, రాజశేఖర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ....భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజలకు తీసుకువెళ్లాలి

## - గోడపత్రికను ఆవిష్కరించిన పల్లా




గాజువాక( విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్తు గ్యారంటీలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చిన మరుక్షణమే తూచా తప్పకుండా అమలు చేస్తారని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలకు శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బాబు షూరిటీ......

భవిష్యత్తు గ్యారంటీ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో క్షేత్రస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లవలసిన బాధ్యత కార్యకర్తలకు ఉందని అన్నారు. దేశంలో సర్వేలు తెలుగుదేశం పార్టీ ప్రభంజనం రాబోయే రోజుల్లో తప్పదని ప్రకటిస్తున్నందున వైకాపా నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.

గాజువాక నియోజకవర్గం లో సెప్టెంబర్ 10 తేదీ నుండి వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి శిక్షకులుగా రాబిన్ శర్మ టీం సభ్యులు. ఆ సాయిస్, లైలా, ఆర్టిఎస్ గౌస్, ఐ టి డి పి డి పి శంకర్ పలు విషయాలు వివరించారు. ఈ కార్యక్రమానికి గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి 87 వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు. కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు 88 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : పుష్య; తిథి : బ॥ ఏకాదశి ప.12.38; పూర్వాషాఢ ఉ.7.41; సా.వ.4.24ల 6.08

గురువారం 31 -08 -2023

a **మేషం** :శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిరచరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థనలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యాదూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పుదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది. i**ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకుతనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. j**మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవుతారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. k **మీనం** :దైవ పుణ్య కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన పనులు మీరే చేసుకోవడం మంచిది. రాజకీయాల్లోని వారికి శత్రువులు అధికమవుతున్నారని గమనించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

# మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు



గాజువాక( విజయభాను న్యూస్) : సీబీఎన్ మిత్రమండలి ఆధ్వర్యంలో పాండ్రంగి జయరాజు అధ్యక్షతన రాఖీ పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీబీఎన్ మిత్ర మండలి గౌరవ అధ్యక్షులు టి హర్షవర్ధన్ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ అన్నా చెల్లెల్లు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని ఈ సందర్భంగా అన్న చెల్లెలు,అక్క తమ్ముళ్లకు రాఖీ శుభాకాంక్షలు తెలుపుతూ అన్నా చెల్లెల అక్క తమ్ముళ్ల అనుబంధం ఎల్లవేళలా ఉండాలని, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

పాండ్రంగి జయరాజు నాయుడు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం లో మీకు ఏ ఇబ్బంది వచ్చినా,ఏ కష్టం వచ్చినా,సిబిఎన్ మిత్రమండలి మీకు అండగా ఉంటుందని, రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని,నియోజవర్గం ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూస్తున్నారని,ప్రతి ఒక్క కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని,ఒకసారి మీ ఏరియాలో ఓటు హక్కు ఉన్నది, లేనిది, చెక్ చేసుకోవాలని, పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా మనందరం సమిష్టిగా కృషి చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. గాజువాక నియోజవర్గం 64,65,66 వార్డుల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు వైస్సార్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. తిప్పల స్వాతి, పప్పల లక్ష్మి,సరోజిని,దేవి, తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది, ఈ కార్యక్రమంలో, పాండ్రంగి జయరాజు, బంధం అప్పలరాజు,పసుపులేటి శ్రీను, అంది బోయిన గురుమూర్తి, కర్రి ఈశ్వరరావు, దేవుపల్లి సీతారాం పూడి శాంతి ధనుంజయ,నెల్లి శ్రీను, మసీనా, ధనరాజు అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కణితి ఉన్నత పాఠశాలకు ఆల్ రౌండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీ



గాజువాక(విజయభానున్యూస్): జీవీఎంసీ 87 వ వార్డు జిల్లా పరిషత్ కణితి ఉన్నత పాఠశాల ఆల్ రౌండ్ ట్రోఫీ గెలుపొందిన సందర్భంగా ఆల్ రౌండ్ ప్రతిభ కనపరిచిన నవీన్, సునీత, శ్రావణి, హేమ దుర్గ తదితర క్రీడాకారులును 87వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రధానోపాధ్యాయులు , పిటి మాస్టర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు స్థానికులు సమక్షంలో క్రీడాకారుల ట్రోఫీ ప్రదర్శన జరిగింది. గత వారం రోజులుగా గాజువాక ఉన్నత పాఠశాలలో జరిగిన త్రో బాల్, కబడ్డీ, రన్నింగ్ ఉత్తమ ప్రతిభను కనబరిచి ఈ ట్రోఫీని కనితి ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో 87 వ వార్డు వైయస్సార్ సిపి నాయకులు ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవిందా, ముద్దపు దామోదర్, దుగ్గప్ప దానప్పలు, చిత్రడ వెంకటరమణ, బోండా గోవిందరాజులు, కోమటి రమాదేవి, పి టీ మాస్టారు మున్నాజి, స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి టిడిపి

- బస్సు బేలే నాణ్యతతో నిర్మించలేని వారు రాజధాని ఎలా కడతారు
- రాష్ట్ర ప్రజలంతా టిడిపి వైపే ఉన్నారు
- ఎన్టీఆర్ 100 రూ, నాణెం రాష్ట్రపతి చేతుల మీదుగా ఆవిష్కరించడం గమనార్హం
- వైసిపి పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేసింది
- మహిళలతో రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న టిడిపి విశాఖ పార్లమెంటరీ ఇంచార్జ్ శ్రీ భరత్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్రుల అన్న తెలుగువారి కీర్తి కిరటం, స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ మహిళా పక్షపాతి అని టీడీపీ విశాఖ పార్లిమెంట్ ఇంచార్జ్ ఎం శ్రీ భరత్ అన్నారు. బుధవారం రక్షాబంధనం సందర్భంగా బీచ్ రోడ్ లో ఉన్న ఆయన కార్యాలయంలో మహిళలు పెద్ద ఎత్తున వచ్చి ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరిపారు. శ్రీ భారత్ కు రాఖీలు కట్టి దీవించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ భరత్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ మహిళలు తో రాఖీ కట్టించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు ఎప్పుడు పెద్ద పీట వేస్తుందని మహిళలు కోసం టీడీపీ ప్రత్యేక మేనిఫెస్టో ను తీసుకొచ్చిందని అన్నారు.విశాఖలో ఆర్భాటంగా నిర్మించిన బస్సు బే కూలిపోయింది కూలిన సమయంలో ఎవరు అక్కడ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయింది అని అన్నారు. బస్సు బే నే సరిగ్గా నిర్మించలేనివారు విశాఖను రాజధానిగా ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఋషికొండ వద్ద గీతం విద్యార్థుల కోసం బస్సు స్టాప్ నిర్మిస్తే అభువృద్ది పనులు పేరుతో కూల్చేశారు. రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం వైపే ఉన్నారని అన్నారు.

ఎన్ టి ఆర్ శతజయంతి సందర్భంగా 100 రూపాయిలు నాణెం రాష్ట్రపతి చేతులు మీదగా విడదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఎన్నికల కమిషన్ ను కలసి తిరుపతి ఎన్నికలు జరిగిన తీరు దొంగ ఓట్ల నమోదుపై వివరించారు. మేము ఎన్నికల కమిషనర్ ను కలిసిన కొద్దీ సమయంలోనే వైసీపీ వాళ్ళు కలవడం విడ్డురంగా ఉందని అన్నారు.

రాష్ట్రంలో వైసీపీ పెద్ద ఎత్తున దొంగ ఓట్లను నమోదు చేసిందని ఆరోపించారు. పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# విశాఖ పశ్చిమ వైకాపా సమన్వయ కర్త ఆనంద్ కు 60 వ వార్డు సమస్యల పై ఆడారి హరీష్ వినతి



ములగాడ(విజయభానున్యూస్): పశ్చిమ నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు ఆడారి హరిష్ 60వ వార్డులో ఉన్న ఇందిరా కాలనీ, బర్మా కాలనీ ఇందిరా కాలనీ స్లమ్, అశోక్ నగర్ తదితర ప్రాంతాలలో నెల కొని ఉన్న ప్రధాన సమస్యల పై విశాఖ పశ్చిమ నియోజ వర్గం ఇన్చార్జ్ ఆడారి అనంద్ కుమార్ కు వినతి పత్రాన్ని ఇచ్చారు. బుధవారం విశాఖ డైరీ ఆఫీసులో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వార్డులో రోడ్లు, డ్రైనేజీలు,కమ్యూనిటీ హాల్, అంగన్వాడి స్కూలు,వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాల లేమి తో స్థానికులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వినతి పత్రం ద్వారా కోరామని, ఆడారి ఆనంద్ సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కరానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆడారి హరీష్ తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమం జగనన్నకు రెండు కళ్ళు లాంటివి

- ప్రభుత్వ పాఠశాలలకు సిఫార్సు లేఖలు ఇవ్వడం ఇదే ప్రథమం
- జగనన్నే మా రక్ష ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి





పూర్ణమార్కెట్ (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 39వ వార్డ్ క్వీన్ మేరీ గర్ల్స్ హై స్కూల్ నందు రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి రక్షణ జగనన్నే అని రాఖీ షేప్ లో విద్యార్థులు మానవహారం చేశారు. ఈ సందర్భంగా పిల్లలు జగనన్నే మా రక్ష అనే నినాదంతో ఆనందంతో కేరింతలతో మన రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన క్వీన్ మేరీ గర్ల్స్ హై స్కూల్ పిల్లలు, వైస్సార్సీపీ మహిళలు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న దీక్షిత, సౌమ్య లు జగనన్న ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలలో భాగంగా నాడు-నేడు లో ప్రైవేట్ స్కూల్ తరహాలోనే అన్నీ సదుపాయాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగనన్న కే దక్కుతుందని ఆనందం వ్యక్తం చేస్తూ అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, డిజిటల్ క్లాస్ రూమ్స్, టాబ్స్, ఆహ్లాదకరమైన ప్లాంటేషన్, కాంపౌండ్ వాల్స్, బాత్ రూమ్స్, పౌష్టిక ఆహారం, క్రీడలు ప్రోత్సహించేలా గ్రౌండ్స్ ఏర్పాటు చేసి పిల్లలు తెలివితేటలు బయటికి తీసుకొచ్చి చంద్రయాన్ -3 సక్సెసఫుల్ కమిటీ మెంబర్స్, ఐఏఎస్, ఐపీస్ లుగా ఉన్నతమైన విద్య కొనసాగించుటకు అన్నీ సదుపాయాలు కల్పించిన సీఎం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్లుగా భావించి సువర్ణ పరిపాలన అందిస్తున్న సీఎం జగన్ కి విశాఖ దక్షిణ నియోజకవర్గం మహిళలు తరుపున రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మనరాష్ట్రం ఏర్పడి చాలా సంవత్సరాల గడుస్తున్నా కేవలం విద్య కొరకే 70వేల కోట్ల రూపాయలు వెచ్చించిన ఘనత మన సీఎం జగన్ కే దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ కొరకు సిఫార్సు లేఖలు ఇవ్వడం ఇదే ప్రథమం అని ప్రైవేట్ స్కూల్స్ మాదిరిగానే ఉన్నతమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభించడం గొప్ప పరిణామని కొనియాడారు. అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, డిజిటల్ క్లాస్ రూమ్స్, టాబ్స్, ఆహ్లాదకరమైన ప్లాంటేషన్, కాంపౌండ్ వాల్స్, బాత్ రూమ్స్, పౌష్టిక ఆహారం, క్రీడలు ప్రోత్సహించేలా గ్రౌండ్స్ ఏర్పాటు చేసి పిల్లలు మనుగడకు దోహదపడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆణిముత్యాలు ప్రోగ్రాం ద్వారా మెరిట్ స్టూడెంట్స్ కి నగదు పురస్కారాలు అందజేయడం ఇంకా ఎంకరేజ్మెంట్ ఇవ్వడం గొప్ప పరిణామని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా వైస్సార్సీపీ మహిళా నాయకులు, స్కూల్ పిల్లలు ఎమ్మెల్యే కి రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్ పర్సన్ కొల్లి సింహాచలం, 35వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు, 35వార్డ్ ప్రెసిడెంట్ అలుపన కనకరెడ్డి, శంకభక్తుల సన్యాసి రావు, దశమంతుల మాణిక్యాల రావు, జేసీఎస్ ఇంచార్జ్ కోన శంకర్, స్టేట్ డైరెక్టర్ సబిరా బేగం, మాజీ కార్పొరేటర్, కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ట్రస్టీ అనురాధ, బెహరా వెంకటరత్నం, సౌత్ మహిళా ప్రెసిడెంట్, స్టేట్ డైరెక్టర్ నీలాపు లక్ష్మి, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబఖాన్, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ బోణి దేవా, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు లండా రమణ, ఆదివిష్ణు, బొగ్గు శ్యామ్, బొర్రా శ్రీనివాస్ రెడ్డి, బాబ్జి, నీలాపు శ్రీనివాస్, టేకి ప్రసాద్, అరుగుల రాజు, సాగర్, పైడిరత్నం, మాధురి, రమణమ్మ, ఇబ్రహీం, సతీష్, తీత్తి కృష్ణ, ఆది, మైలపిల్లి ఆదినారాయణ, సచివాలయం కన్వీనర్స్, గృహసారదులు, అధిక సంఖ్య పిల్లలు, క్వీన్ మేరీ హై స్కూల్ భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై ఆరా

డెంకాడ : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రత్యేక దృష్టిసారించారు. ఈ ప్రక్రియను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డెంకాడ మండల కేంద్రంలో స్వయంగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఆరా తీశారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. ఓటర్లతో మాట్లాడి, వారు అందజేసిన దరఖాస్తులను నిర్ధారించారు. ఇంటింటి సర్వే వివరాలను తెలుసుకున్నారు. ముందుగా పినతాడివాడ గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. బడి ఈడు వయసు వారంతా తప్పనిసరిగా బడుల్లో ఉండాలని ఆదేశించారు. పాఠశాలల్లో శతశాతం చేరికలు జరగాలని స్పష్టం చేశారు. వలస వెళ్లిన వారు కూడా ఎక్కడో ఒక చోట బడిలో చేరిందీ, లేనిదీ ఆరా తీయాలని సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, క్లాప్‌మిత్రలకు జీతాల చెల్లింపు, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్, పిఎం కిసాన్ పోర్టల్లో నమోదు, మధ్యాహ్న భోజన పథకం, రక్తహీనత కేసులు, తదితర అంశాలపై ఆరా తీశారు.

సర్వే ప్రక్రియ పరిశీలన

జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద పినతాడివాడ గ్రామంలో చేపట్టిన స్వామిత్వ సర్వేని కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఇంతవరకు జరిగిన సర్వే ప్రక్రియపై ఆరాతీశారు. రోవర్ పనితీరు, రాళ్లు పాతే ప్రక్రియను పరిశీలించారు. సర్వే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# బీ.హెచ్.ఈ.ఎల్ పరిరక్షణ,ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఏఐటియుసిని గెలిపించండి

మద్దిలపాలెం (విజయభాను న్యూస్): విశాఖపట్నం.. ఈనెల 31వ తేదీన జరగనున్న బీహెచ్ఈఎల్ (బీ.హెచ్.పి.వి) ఎంప్లాయిస్ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బీహెచ్ పి వి స్టాఫ్ అండ్ వర్కర్ యూనియన్ ఎఐటియుసి యునైటెడ్ ప్యానెల్ ను ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కార్మిక చట్టాల అమలు కోసం రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన సౌకర్యాలు సాధన కోసం ఏఐటియుసి ప్యానల్ సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు డి ఆదినారాయణలి పిలుపునిచ్చారు. బుధవారం ఏ ఐ టి యు సి ప్యానల్ గెలుపు కోరుతూ పరిశ్రమలో వివిధ డిపార్ట్మెంట్లలోనూ ఉద్యోగుల నివాస ప్రాంతం టౌన్షిప్ లోను కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు.అనంతరం. బీహెచ్పీవీ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పివిఎన్ రాజు అధ్యక్షతన కళాభారతి ఆడిటోరియంలో జరిగిన జ సభలో ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు దేశీయ పరిశ్రమల నుండి దోచిపెడుతున్నారని ఫలితంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న అనేక చట్టాలు భవిష్యత్తులో కనుమరుగు అవుతాయని ఇటువంటి కీలక సమయంలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ. కార్మిక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేసే ఏఐటియు సి ప్యానల్ గెలిపించాలని గత అనేక సంవత్సరాలుగా గుర్తింపు యూనియన్ పేరుతో తాకట్టు పెట్టి అమ్ముడుపోయిన. ఐ ఎన్ టి యు సి మరియు సిఐటియు నాయకులు చేసిన తప్పుడు ఒప్పందాలు రద్దుచేసి .ఎనిమిది గంటల పని విధానము అమలు కోసం. నేడు పోటీలు ఉన్న ప్రబుద్ధులు వారి సొంత ప్రయోజనాల కోసం బాంచన్ ద్వారా కాల్ మొక్కుతా అని కంపెనీ యాజమాన్యానికి ఊడిగం చేస్తూ ఎత్తివేసిన సబ్సిడీలను పునరుద్ధన కోసం కార్మిక నివాసాలు ఉన్నటువంటి టౌన్ షిప్ మెయింటెన్సు కోసం ఏఐటియుసి ప్యానల్ కీ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీహెచ్పీవీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ కార్మిక ఉద్యోగుల హక్కులు పరిరక్షణ. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుగానికి వ్యతిరేకంగా. చారిత్రాత్మ పోరాటాలు చేసి కార్మిక సంక్షేమ ధ్యేయంగా వందేళ్లు పైగా చరిత్ర కలిగిన ఏఐటీయూసీ గెలిపించాలని.నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక చట్టాలని స్వతంత్రం రాడానికి ముందే ఏఐటియుసి పోరాట ఫలితంగా సాధించి కార్మిక వర్గానికి ఇచ్చిందని గుర్తు చేశారు. గతంలో సిఐటియు ఐ ఎన్ టి సి వారి తప్పితే వేరే వీరు తప్పితే వారు గెలిచి కార్మిక వర్గాన్ని యాజమాన్యానికి తాకట్టు పెట్టి బి.హెచ్.ఇ.ఎల్ కార్మికుల సమస్యల సుడిగుండంలో నెట్టివేసి ఇప్పుడు ఇద్దరు సిద్ధాంతాలను పక్కనపెట్టి స్వయ ప్రయోజనాల కోసం ఐ ఎన్ టి యు సి. సిఐటియు నాయకత్వం. కార్మిక వర్గానికి ఏమి సాధించడానికి ఐక్యంఅయ్యారో కార్మికులు గమనిస్తున్నారని అన్నారు గతంలో దోచుకోవడానికా దాచుకోవడానికా అన్నది విషయాన్ని కార్మికుల అర్థం చేసుకోవాలని అన్నారు.హైదరాబాద్ బీహెచ్ఈఎల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు. ఎస్ డి వి కృష్ణంరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ సంస్థగా ఉన్న బీహెచ్ఈఎల్ లో ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక హక్కులు సాధించుకొని అతిపెద్ద కార్మిక సంఘం గా ఉన్నదని ఏ ఐ టియు సి కార్మిక వర్గానికి ఏదైతే హామీ ఇస్తుందో ఆ మేనిఫెస్టో ప్రకారం కార్మికుల సంక్షేమం కోసం పోరాటం చేసేటువంటి చరిత్ర ఏఐటియుసి ఉన్నదని గతంలో వీరులము సూర్యులు ము అని చెప్పుకుని గతంలో గెలిచిన ఐ ఎన్ టి యు సి, సిఐటియు విశాఖపట్నం బిహెచ్ఎల్ కార్మికులకు గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో అమలు చేయలేక యాజమాన్యం ఎదిరించి పోరాడలేక మరల ఏ మొఖం పెట్టుకొని కార్మికులు ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా బిహెచ్ఎల్ యూనిట్లు అమలవుతున్న ఎనిమిది గంటల పని విధానం గాని కార్మికులకు కార్పెట్ హాస్పిటల్ వైద్య సౌకర్యం గాని.కార్మికుల నివాసయోగమైన టౌన్షిప్ ఆధునీకరణ విషయంలోను ఎక్కడా లేని విధంగా ఇక్కడ మాత్రమే రెండు పంచింగ్ లు విధానం అమలవుతుంటే ఈ సీఐటీయూ ఐ ఎన్ టి యు సి కళ్ళు మూసుకున్నారా అని ఎందుకు యాజమాన్యంపై పోరాటానికి సిద్ధం కాలేదని బీహెచ్ఈఎల్ విశాఖపట్నం కార్మికుల బానిసలుగా చేసి స్థానిక యాజమాన్యం దగ్గర ప్యాకేజీలకు లొంగిపోయినటువంటి వాళ్ళు ను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.




ఈ కార్యక్రమంలో. బిహెచ్ఎల్ యునైటెడ్ ఫ్రంట్ ప్యానెల్ నాయకులు. శోభాకర్ సాహు. బొండా.బాబురావు.కొల్లి దేవుడు. ఏ నర్సింగరావు. జే. రాము. వీరబాబు. భాష. ఏ వెంకటరావు. ప్రశాంత్, టెక్కలి భాస్కరరావు. శ్యాం ప్రసాద్, ఎస్ గోవిందు, వారణాసి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో వైయస్సార్ కు నివాళులర్పిద్దాం

- వై.ఎస్.ఆర్ వర్ధంతి ని విజయవంతం చేయండి
- వైకాపా విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు




మద్దిలపాలెం (విజయభాను న్యూస్): మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించాల్సినదిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కోలా గురువులు పార్టీ అనుబంధం సంఘాల అధ్యక్షులుకు పిలుపు నిచ్చారు. బుధవారం మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అనుబంధ విభాగాల అధ్యక్షుల సమావేశంలో కోలా గురువులు మాట్లాడుతూ సెప్టెంబర్ 2 వ తేదిన మహా నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా రక్తదానం, వస్త్రదానం జరుగుతుందని, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ప్రతి నియోజకవర్గంలో ప్రతి వార్డులలో ను సేవా కార్యక్రమాలు నిర్వహించలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో పార్టీ కార్యాలయం పర్యవేక్షులు రవి రెడ్డి, అనుబంధ విభాగం అధ్యక్షులు ఆడ్డాల కృపా జ్యోతి ( మహిళా ), మాన్యాల శ్రీనివాస్ ( బి.సి), పెంద్ర అప్పన్న( ఎస్.టి ), నమ్మి లక్ష్మణరావు ( విద్యార్థి ), చిక్కా సత్యనారాయణ ( చేనేత ), వానపల్లి ఈశ్వర్ రావు (వాణిజ్య ), అద్దేపల్లి రవిబాబు ( క్రిస్టియన్ ), బయ్యవరపు రాధ ( సాంస్కృతిక ), వంకాయల మారుతీ ప్రసాద్ (సేవదల్ ), కోరడ అప్పల స్వామి నాయుడు (వికలాంగుల ), ఎజ్జల ప్రేమ బాబు ( గ్రీవెన్స్ ) తదితరలు పాల్గొన్నారు .

# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!

మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.


3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.




8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీర్ఘ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.




# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్ని చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజూ** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణ ములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దిని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి :** పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌నున పూర్తిగా నివారించవచ్చు.

**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.

ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కునే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూర్యా మీా=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్షన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

# ఎస్ఐ,ఆర్ఎస్ఐ అర్హత సాధించిన మహిళాలకు దేహదారుఢ్య పరీక్షలు



విశాఖపట్నం(విజయభాను న్యూస్): ఎస్ ఎల్ పి ఆర్ బి ఆధ్వర్యంలో నిర్వహించు స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ ఎస్ఐ/ఆర్ఎస్ఐ ల పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా విశాఖపట్నం రేంజ్ కు సంబంధించి ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన 685 మంది మహిళా అభ్యర్థులకు దేహదారుఢ్య (ఫిజికల్ మెజర్మెంట్ & ఫిజికల్ ఎఫిషియన్సీ) పరీక్షలను కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ ఎస్.హరికృష్ణ ఐపీఎస్, విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి దీపిక పాటిల్ ఐపీఎస్ వారి ప్రత్యేక పర్యవేక్షణలో పరీక్షలు జరిగాయి . ఈరోజు మొత్తం 685 మంది మహిళా అభ్యర్థులకు గాను, 512 మంది హాజరయ్యారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరవు అభ్యర్థులు తప్పనిసరిగా పుట్టిన తేదీకి సంబంధించిన,కనీస విద్యార్హతకు సంబంధించిన, కుల ధ్రువీకరణకు సంబంధించిన, ఓబీసీ నాన్ క్రిమిలేయర్ అయితే రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ తర్వాత తీసుకున్న నాన్ క్రిమిలేయర్, అబారిజన్ ఎస్టి అయితే వాటికి సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, అటేస్టేడ్ జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలి.

అభ్యర్థులకు మొదటగా ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన, బయోమెట్రిక్ పరిశీలన అనంతరం ఎత్తు,బరువు కు సంబంధించిన ఫిజికల్ మెజర్మెంట్ పరీక్ష లు నిర్వహించడం జరిగింది.

వాటిలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 1600 మీటర్స్ రన్, తదనంతరం 1600 మీటర్స్ రన్ లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 100 మీటర్స్ రన్ మరియు లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మరియు నోడల్ ఆఫీసర్ దిలీప్ కిరణ్, అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఇతర అధికారులు మరియు మినిస్ట్రీయల్ సిబ్బంది పాల్గొన్నారు.






# గ్రేటర్ కాంట్రాక్టర్ల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం

- నూతన కార్యవర్గ ఎంపికకు 11 మందితో కూడిన కమిటీ
- మాజీ అధ్యక్షుడు రొంగలి జగన్నాథం కు ఘన సన్మానం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశము అధక్షుడు వీరారెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంట్రాక్టర్ల వ్యవస్థాపక అధ్యక్షులు రొంగలి జగన్నాథం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సర్వసభ్య సమావేశములో కాంట్రాకర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించారు. ప్రస్తుతమున్న కార్యవర్గము గడువు ముగియడముతో నూతన కార్యవర్గము ఏర్పాటు చేయడం కొరకు 11 మంది సీనియర్ సభ్యులతో కూడిన కమిటీ వేసి, వారికి కార్యవర్గ సభ్యులను ఎంపిక చేయడానికి సర్వ హక్కులను ఇస్తూ ఏకగ్రీవముగా తీర్మానం చేశారు. సభను ఉద్దేశించి ముఖ్యఅతిది జగన్నాథం మాట్లాడుతూ త్వరలోనే సమస్యలకు పరిష్కారము చూపు తామని, ఎన్నికల కమిటీ అందరికి అమోగ్య మైన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక జరుపుతామని సభా ముఖముగా తెలిపారు.

ఈ సర్వసభ్య సమావేశములో మాజీ అధ్యక్షులు వి సత్యనారాయణ (భాను), కన్వీనర్ గొంప చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రంధి సాధురావు మరియు దాదాపు 300 మంది సభ్యులు పాల్గొన్నారు.



# స్థిరమైన అభివృద్ధికి మెరుగైన ఆరోగ్యం పై జిమ్సర్‌లో సదస్సు

సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్)** : ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధేశించిన స్థిరమైన అభివృద్ధికి తోడ్పడే మెరుగైన ఆరోగ్య కార్యక్రమాలపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్‌స్ (జిమ్సర్) ఆసుపత్రి సామాజిక వైద్య విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎన్.జి.నాగమణి తెలిపారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ సంయుక్తంగా గీతం వేదికగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సదస్సులో బాలల ఆరోగ్యం, కౌమార్య ఆరోగ్యం, పోషకాహారం, మానసిక ఆరోగ్యం, పర్యావరణం, గిరిజన ఆరోగ్యం, వివిధ ఆరోగ్య పథకాల ఆవిర్భావం, అంటువ్యాధులు, వైద్య ఆరోగ్య నిర్వహణ పద్దతులపై నిపుణులు ప్రసంగిస్తారని తెలిపారు. విశాఖపట్నం. పత్రికా సంబంధాల అధికారి

# ప్రపంచ స్కేటింగ్ లో సత్తా చాటిన మోక్షజ్ఞ



విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖపట్నానికి చెందిన చిరంజీవి మోక్షజ్ఞ నారాయణ నగిరెడ్డి ఆస్ట్రేలియా - బ్రిస్బేన్ లో జరిగిన వరల్డ్ స్కేట్ ఓషియానియా ఛాంపియన్షిప్స్ - టొట్స్ కేటగిరీ లో 9 ఏండ్ల వయసులో పోటీలలో అతి పిన్న వయస్కుడు గా పాల్గొని ఏకంగా నాలుగు కేటగిరీల లో పసిడి పతకాలను సాధించారు. ఫ్రీ స్టైల్ , సోలో డాన్స్ , ఫిగుర్ స్కేటింగ్, ఇన్ లైన్ స్కేటింగ్ విభాగాలలో పసిడి పథకాలు సాధించి, అంతర్జాతీయ స్థాయి లో నాలుగు పసిడి, జాతీయ స్థాయి లో ఆరు బంగారు, ఐదు వెండి, ఒక కాంస్య పతకం, రాష్ట్ర స్థాయి లో పదకొండు పసిడి, నాలుగు వెండి, ఒక కాంస్య పతకం,జిల్లా స్థాయి లో పన్నెండు , రెండు వెండి, రెండు కాంస్య పతకాల తో ఇప్పటి వరకు 48 పతకాలు సాధించాడు. విశాఖ వాలీ స్కూల్ లో ఫిఫ్త్ ఏ చదువుతున్న మోక్షజ్ఞ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుందాం.

# కల్వర్టు పనులు త్వరతగతిన పూర్తి చేయండి

## జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : 28వ వార్డులో చేపడుతున్న కల్వర్టు పనులను త్వరతగతిన పూర్తిచేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 28, 31 వార్డుల పరిధిలోని సంతోషిమాత కాలనీ, పితాని దిబ్బ, భానుజీ నగర్, నెహ్రూ నగర్, నీలమ్మ వేప చెట్టు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంతోష్ నగర్ కాలనీ, నెహ్రూ నగర్ లలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను త్వరతగతిన పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. వార్డులో పారిశుద్ధ్య పనులు మెరుగుపరుచుకోవలసిన అవసరం ఉందని, వార్డులలో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని కమిషనర్ శానిటరీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వ్యర్థాలు కనిపిస్తే ఇకపై ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భానుజీ నగర్లో సామాజిక మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని వాటి స్థానంలో సామాజిక భవనం నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని 28వ వార్డు వైయస్సార్సీపి పార్టీ వార్డ్ ఇంచార్జ్ దుర్గారావు కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ పరిశీలిస్తామని తెలిపారు. 31వ వార్డులో చాలావరకు రోడ్లు కాలువలు శిథిలా వ్యవస్థలో ఉన్నాయని వాటిని పునర్నిర్మించాలని, నీలమ్మ వేపచెట్టు వద్ద ఉన్న డస్ట్ బిన్ ను తొలగించాలని అలాగే రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను, భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని కార్పొరేటర్ బిపిన్ జైన్ కమిషనర్ కు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజు, కార్యనిర్వాహక ఇంజనీరు రమణమూర్తి, ఏ ఎం ఓ హెచ్ చుక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవలస జంక్షన్ నుండి సంతబయలు వరకు రైల్వే నడక వంతెన నిర్మించండి

- వాల్తేర్ డిఆర్ఎం కి వినతి పత్రం సమర్పించిన బిజెపి నేతలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ కొత్తవలస రైల్వే లైన్ పై నడక వంతెన మార్గం ను ఏర్పాటు చేయుట కొరకు బుధవారం విశాఖపట్నంలో రైల్వే డివిజనల్ మేనేజర్ సౌరబ్ ప్రసాద్ కు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు తో కలసి కొత్తవలస బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల అప్పారావు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొత్తవలస రైల్వే స్టేషన్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే ఎక్స్ప్రెస్ రైలు ఆగేటట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు కి కొత్తవలస మండల ప్రజల తరపున చొక్కాకుల అప్పారావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ తమటపు రాము పాల్గొన్నారు.

# మల్కాపురం పిఎస్ కు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

- ప్రారంభించిన డిసిపి 2 కే ఆనంద రెడ్డి, హెచ్పిసీఎల్ ఎండి రతన్ రాజు



మల్కాపురం (విజయభాను న్యూస్) : వారి సౌజన్యంతో మల్కాపురం పోలీస్ స్టేషన్లో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన డిసిపి జోన్ 2 కె. ఆనంద్ రెడ్డి మరియు ఏసిపి (హార్బర్) బీ మోసెస్ పాల్ మరియు హెచ్ పి సి ఎల్ ఎండి రత్నరాజు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. మల్కాపురం పోలీస్ స్టేషన్ సిబ్బందికి మరియు పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలకు, ఫిర్యాదిదారులకు ఎప్పటినుండో త్రాగడానికి నీరు లేక ఇబ్బంది పడేవారు. మరియు ఆరోగ్య సమస్యలు వస్తూ ఉండేవి. ఈ సమస్యను గమనించిన డీసీపీ జోన్ 2 కె.ఆనంద్ రెడ్డి సహృదయంతో, సిబ్బంది మరియు ప్రజలు ఇబ్బందులను తెలుసుకొని ఆ సమస్యను వెంటనే హెచ్పిసిఎల్ యాజమాన్యం వారి దృష్టికి తీసుకెళ్లి సుమారు 7,17,895/- రూపాయలు విలువగల మినరల్ వాటర్ ప్లాంట్ ను గ్రాంట్ చేయించి బుధవారం సాయంత్రం ఐదు గంటలకు హెచ్పీసీఎల్ ఎండి రత్నరాజు మరియు డీసీపీ కె. ఆనంద్ రెడ్డి ప్రారంభించడమైనది. పోలీస్ సిబ్బంది మరియు ప్రజల యొక్క త్రాగునీటి సమస్యను తెలుసుకొని వెంటనే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహాయం చేసిన హెచ్పీసీఎల్ యాజమాన్యానికి మరియు డీసీపీ జోన్ -2 కె.ఆనంద్ రెడ్డి కి ప్రజలు మరియు సిబ్బంది ఆనందంతో అభినందలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ కిరణ్, పిఆర్ఓ కాళీ మరియు మల్కాపురం పోలీస్ స్టేషన్ సిఐ జీ.డీ. బాబు మరియు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com